

13

ఉర్దూ మీడియం పాఠశాల మూసివేసి

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా


# ప్రభాత సమాచారం


https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 22 ఏప్రిల్ 2026 | ■ 13 పేజీలు


# అగ్ని గుండంలా ఆదిలాబాద్




## ప్రపంచంలోనే 'టాప్ 14' హాటెస్ట్ సిటీ!

- ఎల్డోరాడో వెదర్ నివేదికలో షాకింగ్ నిజాలు
- జిల్లాను దహిస్తున్న ఉష్ణోగ్రతలు
- నిప్పులు చెరుగుతున్న భానుడు
- పచ్చని అడవులు మాయం
- విదర్భ పాడి గాలులతో జిల్లాకు ముప్పు
- ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు
- మధ్యాహ్నం 12 దాటితే నిర్మానుష్యంగా మారుతున్న పట్టణాలు
- తాజాగా భీమారంలో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
- ప్రపంచ స్థాయిలో 'హీట్ వేవ్' డేంజర్ బెల్స్..
- అమెరికాకు చెందిన వాతావరణ సంస్థ ఎల్డోరాడో షాకింగ్ రిపోర్ట్
- అప్రమత్తమైన ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఆదిలాబాద్ ఇప్పుడు నిప్పుల కొలిమిగా మారింది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భానుడి భగభగలు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' వెల్లడించిన గణాంకాలు యావత్ జిల్లాను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేడిగా ఉన్న మొదటి 14 నగరాల జాబితాలో ఆదిలాబాద్ చోటు సంపాదించుకోవడమంటే పరిస్థితి ఎంతటి ప్రమాదకర స్థితికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు. గతంలో దట్టమైన అడవులతో, పచ్చదనంతో చల్లగా అలరారిన ఆదిలాబాద్, నేడు ఎందుకు అగ్నిగుండంగా మారుతోంది? ప్రకృతి ప్రసాదించిన పచ్చదనాన్ని మానవ తప్పిదాలతో కోల్పోవడం ఒక ఎత్తయితే, పొరుగున ఉన్న విదర్భ సరిహద్దుల నుండి వీస్తున్న వేడి, పొడి గాలులు జిల్లాను నిప్పుల దగదగల్లోకి నెట్టేస్తున్నాయి. మధ్యాహ్నం వేళ రోడ్లపై అడుగు పెట్టాలంటేనే జనం భయపడుతున్నారంటే, ఈ ఉష్ణతాపం ప్రకృతి ప్రకోపానికి నిదర్శనంగా నిలుస్తోంది.




## రిమ్స్‌లో సరికొత్త వైద్య విప్లవం

- ప్రసూతి విభాగంలో అధునాతన వైద్య పరికరాలను ప్రారంభించిన కలెక్టర్, ఎంపీ
- అభివృద్ధి కమిటీ నిధులతో తల్లి, బిడ్డల ఆరోగ్య పర్యవేక్షణకు పెద్దపీట..
- రూ.6.33 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం
- మెరుగైన సేవల దిశగా అడుగులు

వైద్య రంగంలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి సేవలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ప్రసూతి విభాగంలో తల్లీబిడ్డల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అత్యాధునిక వైద్య పరికరాలను కలెక్టర్ రాజర్షిషా, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. కేవలం పరికరాల పంపిణీకే పరిమితం కాకుండా, ఆస్పత్రి మౌలిక వసతుల కల్పన, సమగ్ర అభివృద్ధి కోసం రిమ్స్ కమిటీ ఏకంగా రూ.6.33 కోట్ల భారీ నిధులకు ఆమోదం తెలపడం, జిల్లా వైద్య ఆరోగ్య రంగంలో కీలక పరిణామంగా మారింది. దీంతో వైద్య సేవలు నాణ్యతతో అందుబాటులోకి రానున్నాయి.

## నిర్మల్ కోటలో 'రహస్య' గర్భం

- వెలుగుచూసిన 200 మెట్ల పురాతన బావి!
- శత్రువుల నుంచి తప్పించుకునేందుకు సైనిక వ్యూహంగా కట్టడం
- నిమ్మలనాయుడు పాలన నాటి అద్భుతమైన నిర్మాణ శైలి
- నిమ్మలనాయుడు కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చరిత్ర పరిశోధకుల విజ్ఞప్తి





10

## ఎండల నుంచి ఉపశమనం.. రైతుకు కన్నీరు!

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈదురు గాలులతో బీభత్సం సృష్టించిన అకాల వర్షం
- మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దయిన శనగ, మొక్కజొన్న, పసుపు పంటలు
- నేలకొరిగిన 22 విద్యుత్ స్తంభాలు..
- ట్రాన్స్‌కోకు రూ.5.5 లక్షల నష్టం

ఎండ వేడిమితో అల్లాడుతున్న జనానికి కాస్త ఉపశమనం కలిగించాల్సిన వరుణుడు, అన్నదాతకు మాత్రం కన్నీళ్లే మిగిల్చాడు. మంగళవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లాను ముంచెత్తిన భారీ అకాల వర్షం, ఉగ్రరూపం దాల్చిన ఈదురుగాలులు అతలాకుతలం చేశాయి. వేసవిని వర్షకాలంగా మార్చిన ఈ గాలివాన.. మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన శనగ, మొక్కజొన్న కుప్పలను నీటిపాలు చేయడమే కాకుండా, విద్యుత్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. కష్టపడి పండించిన పంట కళ్లముందే తడిసి ముద్దవుతుంటే, మొలకలు వచ్చే ప్రమాదంతో రైతన్న గుండె ఆవేదన అశ్రునయనాలవుతోంది.



## ఆర్టీసీలో సమ్మె సైరన్

- సంస్థ రక్షణ, డిమాండ్ల సాధన కోసం పోరుబాట
- నేటి నుంచి సమ్మెలో కార్మికులు
- పెరిగిన పని భారం... ఒత్తిడిలో కార్మికులు

## అడవి బిడ్డలకు 'నగర దర్శనం'

- నేడు 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్' ప్రారంభం

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం








- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- జిల్లా కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహణ...
- కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తాం..

**మంచిర్యాల, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.పి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా పాలనలో పది సంవత్సరాల లో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని, నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధు లు కేటాయించి క్షేత్ర స్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవం తం చేయడం జరుగుతుందన్నారు. అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరి గిందని, పనులు పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

# లబ్ధిదారుల ముంగిట ప్రభుత్వ సంక్షేమం



- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో లబ్ధిదారుల గృహాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఇచ్చోడ, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఇచ్చోడ మండలంలోని సాత్ నంబర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకంలో భాగంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు లత - సంతోష్, సంగీత - రాజు కుటుంబాల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటగా లబ్ధిదారుల ఇళ్లను కలెక్టర్ రాజర్షి షా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నూతన గృహాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నా మని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంక ర్, డిపిఓ రమేష్, డిఎల్పీఓ ఫణిందర్, తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ రవీందర్, సర్పంచ్ రమేష్ నాయక, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఒంటరిగా వెళుతున్న వృద్ధురాలి పుస్తెలతాడు దోపిడీ

- 10 గంటల్లోనే నిందితుల అరెస్ట్
- వేంపల్లిలో వృద్ధురాలిపై కారం పొడి చల్లి చోరీ
- కేసును ఛాలెంజింగ్‌గా తీసుకుని, నిందితులను పట్టుకున్న హాజీపూర్ పోలీసులు.
- బంగారం, బైక్ స్వాధీనం

**మంచిర్యాల, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ఒంటరి వృద్ధురాలి మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును అపహరించిన కేసును పోలీసులు ఛాలెంజ్ గా తీసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాష్ వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం 9:30 గంటలకు వేంపల్లి గ్రామంలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న వొద్దురాలిని బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు బెదిరించి బలవంతంగా మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు దొంగిలించినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు పోలీసు ప్రత్యేక బృందాలతో తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. నమ్మదగిన సమాచారంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు మీదుగా రామగుండం వైపు వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ప్రాజెక్టు గేటు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అపహరించిన బంగారు పుస్తెలతాడు. ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, వాహన పత్రాలు, 50 గ్రాముల కరాణి కారం పొడి ప్యాకెట్, రెండు గ్లాసులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు రామగుండం ఎన్టీపీసీ కి చెందిన విజేతల శ్రీనివాస్, దాసరపు సతీష్ లుగా గుర్తించిచారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు ను 10 గంటల్లోనే చేదించిన సీఐ రవీందర్, ఏఎస్ఐ ఎజాజ్, కానిస్టేబుల్ సత్యనారాయణ, రాజేందర్, శ్రీనివాస్, నరేందర్‌లను సీపీ అభినందించారు.

# డయల్ 100 కాల్స్‌పై తక్షణ స్పందన







- బాధితులకు భరోసానివ్వాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మావల పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఉదయం మావల పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ, సిబ్బంది విధులను, పోలీస్ స్టేషన్కు వచ్చి బాధితుల పట్ల వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి, వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, నేరస్తులు దొంగతనాలు చేసి వాహనాల యొక్క చేసేస్ నంబర్సు చెరిపివేసి వినియోగిస్తారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా స్వంతంగా సమాచార వ్యవస్థను, నిఘా వ్యవస్థను, అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా వార్డు పోలీస్ ఆఫీసర్ల ద్వారా ఎంక్వైరీ జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా పలు కేసులలో బెయిల్ పై ఉంటూ, పోలీస్ స్టేషన్కు హాజరుకు రాని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, సక్రమంగా రాని వారి బెయిల్ రద్దుకై సిఫార్సు చేయాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్ నందు ఉన్న రికార్డులను పరిశీలించారు, బాధితుల సమస్యలపై సరైన దర్యాప్తు చేసి సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. డయల్ హండ్రెడ్ ద్వారా వచ్చే ప్రతి ఒక్క కాల్ కి వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, బాధితులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రయత్నించాలని, సమస్యలను పరిష్కరించేలా చర్యలను చేపట్టాలని తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్య పెద్దది కాకుండా, సమయస్ఫూర్తితో వ్యవహరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని తెలిపారు. రాత్రి సమయాల్లో మధ్యాహ్నం సమయాలలో దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహన కల్పించాలనిన్నారు. కార్యక్రమంలో మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్, సిఐ కర్ర స్వామి,ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి జూపల్లి

- నేడు 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్' ప్రారంభం
- ఉట్నూరు నుంచి హైదరాబాద్‌కు 650 మంది ఆదివాసీల విజ్ఞాన యాత్ర
- రివర్స్ టూరిజంలో భాగంగా గిరిజన సంస్కృతి-నగర నాగరికతకు వారధి
- ఏప్రిల్ 22 నుంచి మూడు విడతలుగా చారిత్రక కట్టడాల సందర్శన, విజ్ఞాన యాత్ర..




**ఉట్నూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ బిడ్డల అభ్యున్నతే లక్ష్యంగా, వారిలో విజ్ఞాన కాంతులు నింపాలన్న పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వినూత్న ఆలోచన ఆచరణలోకి రానుంది. గతంలో ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో పర్యటించిన సందర్భంలో, అక్కడి ఆదివా సీలతో ముచ్చటించిన మంత్రి.. "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచనల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పేరుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలను చూడటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వారసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన సంకల్పం. వారి ఆలోచనల నుంచి పుట్టిన ఈ ప్రత్యేక విజ్ఞాన యాత్రలో ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు పాల్గొంటున్నారు. ఆదివాసీల సంస్కృతికి – నగర నాగరికతకు మధ్య వారధిని నిర్మించాలన్న మంత్రి ఆకాంక్ష ఈ కార్యక్రమం ద్వారా నెరవేరనుంది.

ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్'ను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం గోండుగూడలో బుధవారం 6 గంటలకు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతంలో ఉట్నూరు మండలం కుమ్మరికుంటలో పర్యటించిన సందర్భంలో, అక్కడి ఆదివాసీలతో ముచ్చటించిన మంత్రి.. "మిమ్మల్ని హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడి అభివృద్ధిని, చారిత్రక కట్టడాలను చూపిస్తాను" అని హామీ ఇచ్చారు. తన ఆలోచనల నుంచి పుట్టిన వినూత్న కార్యక్రమానికి 'ఆదివాసీ టూరిజం ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్' పేరుతో కార్యరూపం దాల్చనుంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఉట్నూరు మండలం గొండుగూడలో జెండా ఊపి ఈ విజ్ఞాన యాత్రను మంత్రి జూపల్లి స్వయంగా లాంఛనంగా ప్రారంభించనున్నారు. కేవలం పర్యాటక ప్రదేశాలను చూడటమే కాకుండా, ఆదివాసీలు ప్రపంచ పోకడలను, ఆధునిక అభివృద్ధిని, చారిత్రక వారసత్వాన్ని దగ్గరగా గమనించాలన్నది మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన సంకల్పం.



ఉట్నూరు ప్రాంతానికి చెందిన సుమారు 650 మంది ఆదివాసీలు హైదరాబాద్‌ను సందర్శించనున్నారు. రివర్స్ టూరిజంలో భాగంగా ఆదివాసీల సంస్కృతికి–నగర నాగరిక తకు మధ్య వారధిని నిర్మించాలన్న ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**22 నుంచి 26 వరకు మొదటి విడత పర్యటన..**

ఈ విజ్ఞాన యాత్రను మొత్తం మూడు విడతలుగా రూపకల్పన చేశారు. ఏప్రిల్ 22 నుంచి 26 వరకు సాగే ఈ పర్యటనలో ఒక్కో బ్యాచ్‌కు 200 నుండి 250 మంది చొప్పున మూడు బ్యాచ్‌లుగా హైదరాబాద్‌ను సందర్శిస్తారు. వీరి సౌకర్యార్థం మంత్రి ఆదేశాల మేరకు 5 ప్రత్యేక ఏసీ బస్సులను పర్యాటక శాఖ సిద్ధం చేసింది.

**సందర్శించే ప్రాంతాలు ఇవే...**

హైదరాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం, చార్మినార్, గోల్కొండ కోట, తారామతి బరాదరి, లుంబినీ పార్క్, శిల్పారామం వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలను వీరు సందర్శించనున్నారు. ఆదివాసీ అతిథిలకు బస, భోజన వసతులలో ఎటువంటి లోటు రాకుండా చూడాలని ఇప్పటికే మంత్రి అధికారులను ఆదేశించారు. చారిత్రక కట్టడం తారామతి బరాదరిలో వీరికి బస ఏర్పాటు చేశారు.



## కాగజ్‌నగర్ వెల్కమ్ హోటల్‌లో గ్యాస్ పేలుడు

**ఐదుగురు కూలీలకు తీవ్రగాయాలు**

**ఒకరి పరిస్థితి విషమం**

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని వెల్కమ్ హోటల్‌లో మంగళవారం తెల్లవారుజామున గ్యాస్ సిలిండర్ పేలి ఐదుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం 5:30 గంటల సమయంలో వంట చేస్తున్న క్రమంలో కమర్షియల్ సిలిండర్ గ్యాస్ పైపు ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం జరగడంతో అక్కడ పనిచేస్తున్నటువంటి రోజువారి కూలీలు మల్లయ్య, మొబీన్, సుభాష్, గౌస్, సురేష్. గాయపడ్డారు వారిని వెంటనే విజయ హాస్పిటల్‌కు తరలించారు. వీరిలో మల్లయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపాల్ సందర్శించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్, పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అధికారులు

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**
కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి.హరిసింగ్‌లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బడి బాట.. అక్షర ఉజ్వల భవిష్యత్తుకు బాటలు



- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం
- 'బడి బాట' పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన 'బడి బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అందుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నైపుణ్యాధారిత బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్ఎస్ చిత్రు, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, సంజయ్, ఏలీయా, భాస్కర్, స్వామి, బాబన్న, నితిన్, సంజీవ్ రెడ్డి, దేవిదాస్, లక్ష్మణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రారంభం

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని నస్పూర్ డివిజన్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ నేపథ్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు, తేమ మిషన్, గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాల మోసపోయారని, ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు. స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబందిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ అధికారి రామకృష్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ ముని, డివిజన్ కార్పొరేటర్‌లు లగిశెట్టి రాజయ్య, రాచమల్ల కమల, టి.ఎం.సి. చంద్రయ్య పాల్గొన్నారు.



## కడెంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కడెం, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**
రైతుల ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ పేర్కొన్నారు. కడెం మండలం బెల్లాల్ గ్రామంలో మంగళవారం పాండవపూర్ పీఏసీఎస్ (గ్రాజూ) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వం ముందున్న ముఖ్య ఉద్దేశమని, అందులో భాగంగానే ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు తమ పంటను ఈ కేంద్రాలకే తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన ధరతో అమ్ముకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లాల్ సర్పంచ్ బొంతల లక్ష్మీ భూమన్న యాదవ్, ఉప సర్పంచ్ అల్లాటి అనూష శ్రీనివాస్, ఖానాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ డి. రాజశేఖర్ పాల్గొన్నారు.





ఆగి ఉన్న టిప్పర్‌ను

## ఢీకొన్న బైక్..వ్యక్తి దుర్మరణం

- తపాల్‌పూర్ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం
- మందపల్లి గ్రామానికి చెందిన బిల్ల మహేందర్ అక్కడికక్కడే మృతి
- విచారణ చేపట్టిన జన్నారం పోలీసులు

**జన్నారం, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రోడ్డుపై ఆగి ఉన్న టిప్పర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మార్బుల్ పని చేసుకునే బిల్ల మహేందర్ (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం ప్రకారం.. జన్నారం మండలం మందపల్లి గ్రామానికి చెందిన బిల్ల మహేందర్, వృత్తిరీత్యా మంచిర్యాలలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. మంగళవారం రాత్రి ఆయన తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, జన్నారం తపాల్‌పూర్ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న టిప్పర్‌ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన మహేందర్ సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఉదరు కిరణ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిడుగు పాటుతో ఎద్దు మృతి

**కుభీర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** మండలంలోని రంగశివిని తండా 1కు చెందిన రాథోడ్ పిరాజీ అనే రైతు కు సంబదించిన ఎద్దు మంగళవారం ఉదయం పిడుగు పాటుకు గురై మృత్యువాత చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం సమయంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న చెట్టుకు రెండు ఎద్దులను కట్టి తిరిగి ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చిన కొద్దీ సమయంలోనే ఒక్కసారిగా ఉరుములు మెరుపులు మెరియడంతో చెట్టు కట్టేసిన రెండు ఎద్దుల్లో నుంచి ఒక్క ఎద్దు తాడు తెంపుకొని పరిగెత్తింది. అక్కడే ఉన్న ఒక్క ఎద్దుపై పిడుగు పడడంతో అక్కడిక్కడే మృత్యువాత చెందిందని తెలిపారు. వెంటనే రైతు గ్రామస్తులు వెంటనే పశు వైద్యాధికారి విశ్వజిత్ రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఎద్దు విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని తెలిపారు.



## పేకాట శిబిరం పై దాడి

**జైపూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** జైపూర్ మండలంలోని టేకుమట్ల శివారులో ఎస్సై రాజశేఖర్ నేతృత్వంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి, టేకుమట్ల, ఇందారం గ్రామాలకు చెందిన పది మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుంచి రూ. 16,600 నగదు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు కోరారు.

# కాంగ్రెస్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి

### మంత్రి వివేక వెంకటస్వామి



**చెన్నూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అభివృద్ధి సాధ్యపడుతుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు జర్మనీ దేశంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కార్మిక భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్ వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్ వాడీ టీచర్లకు అందిస్తున్న సెల్ ఫోన్లను సద్వినియోగం చేసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజా పాలన కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూరుతుందని ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి లబ్ది దారులకు అందుతున్నాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల నిధులతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ప్రజల సొమ్మును వృథా చేసి కల్వకుంట్ల కుటుంబం కోట్లు సంపాదించారని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తాను తెచ్చిన నిధులే ఇప్పుడు ఖర్చు చేస్తున్నారని అనడం సిగ్గుచేటు అన్నారు. అప్పుడు నిధులు ఉంటే అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఎందుకు వదిలేసారో చెప్పాలన్నారు. కేవలం సోషల్ మీడియాను అడ్డు పెట్టుకొని ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఇక్కడ యువతకు ఉపాధి కల్పించడానికి జర్మనీ సంస్థ టామ్ కామ్ తో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని.. యువకులు జర్మనీలో ఉపాధి పొందాలంటే క్యాంపు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా, వైస్ చైర్మన్ వినయ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బోథ్‌లో అకాల వర్షం బీభత్సం



- కళ్ళముందే తడిసి.. కన్నీరు పెడుతున్న రైతన్న
- గంటపాటు కురిసిన భారీ వర్షం..
- నేలపాలైన మొక్కజొన్న, జొన్న పంటలు..
- విరిగిన విద్యుత్ స్తంభాలు. రాకపోకలకు అంతరాయం

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):** బోథ్ మండలంలో మంగళవారం ఉదయం ప్రకృతి ప్రకోపించింది. గంటపాటు కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులతో జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. ముఖ్యంగా చేతికి అందివచ్చిన పంటను కళ్ళాల్లో కుప్పలుగా పోసి, అమ్మకానికి సిద్ధం చేసిన రైతుల ఆశలు ఆవిరయ్యాయి. గాలివాన తీవ్రతకు మొక్కజొన్న, జొన్న పంటలు నేలపాలవ్వడంతో పాటు, ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. అప్పటి వరకు కష్టపడి సాగు చేసిన పంట కళ్ళముందే పాడైపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టాన్ని చూసి వారు లబోదిబోమంటున్నారు. మండలంలోని దన్నూర్, పిప్పలదరి, మరలపల్లి, బోథ్ గ్రామాల్లో ఈదురు గాలుల ధాటికి విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. రోడ్ల మధ్యలో భారీ వృక్షాలు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. విరిగిన చెట్లను తొలగించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. వర్షం వల్ల జరిగిన నష్టంపై వివరాలు సేకరిస్తున్నారు.



మెనూ ప్రకారం విద్యార్థులకు

## భోజనం అందించాలి

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మంగళవారం ఉదయం తాసిల్దార్ సుభాష్ చంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు రికార్డులను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆడపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. పాఠశాలలో ఉన్న వసతులను వారికి ఉన్న ఇబ్బంది లను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ సూరజ్ రావు పాఠశాల ప్రిన్సిపాల్ వలిత ఉన్నారు.

## ఆందోళన చెందకండి

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** బోథ్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన యాదవ్ సుభాష్ ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బోత్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడ గజేందర్ పరామర్శించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబీకులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ జి రాజు యాదవ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్ చట్ల ఉమేష్ నేరడిగొండ మండల నాయకులు మధుకర్ అచ్చితానంద రెడ్డి బుజ్జ సాయన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి సద్దాం మౌలానా విష్ణువర్ధన్ తదితరులు ఉన్నారు.



33% మహిళా రిజర్వేషన్‌లో

# సామాజిక న్యాయం పాటించాలి




**బెల్లంపల్లి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)** 33% మహిళా రిజర్వేషన్ బిల్లులో సామాజిక న్యాయం అమలు చేయాలని డీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి దేవీ పోచన్న డిమాండ్ చేశారు. బెల్లంపల్లి సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన డిహెచ్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తీసుకొచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లు సామాజిక న్యాయ సూత్రాలను పూర్తిగా ప్రతిబింబించేలా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా మహిళా రిజర్వేషన్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు ప్రత్యేకంగా వాటా కేటాయిస్తూ సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బిల్లు తన అసలు లక్ష్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే దేశంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మతం మారిన కారణంగా దళితుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల రిజర్వేషన్‌కు సంబంధించిన న్యాయ, విధాన పరమైన అడ్డంకులను తొలగించి, సంబంధిత తీర్పులను పునర్ సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే, డీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సంద్రంగా ఏప్రిల్ 16,17 తేదీలలో వరంగల్ లో జరిగిన 2వ రాష్ట్ర మహాసబల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచన్న, రాష్ట్ర సమితి సభ్యులుగా మామిడి గోపి, బొల్లం తిలక్ అంబేద్కర్ ర్లను బెల్లంపల్లి పట్టణ సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. సమావేశంలోఆడెపు రాజమౌళి సీపీఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీపీఐ సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, సీపీఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు గుండా మాణిక్యం, రత్నం రాజన్న, బొంకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# సదుపాయాలు కల్పించాలి



- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని సిబ్బందికి ఆదేశం
- పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచన

**బెల్లంపల్లి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు, మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు. వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగించాలని తెలిపారు. బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి, వారి నైపుణ్యతను అభినందించారు. చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---



### చెరువుల పునరుద్ధరణతో

## భూగర్భ జలాలు పెంపు

**చెరువుల మరమ్మతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**లక్ష్మణచందా, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో రూ.14 లక్షలతో ఊర చెరువు మరమ్మతులకు, రూ. 8లక్షలతో పులి చెరువు మరమ్మతులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. చెరువుల మరమ్మత్తుల నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారికి గ్రామ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా మహేశ్వర్ రెడ్డి గారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓస కవితా రాజు సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, మండల బీజేపీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

---

## జీవన్ రెడ్డికి అభినందనలు తెలిపిన నిర్మల్ నేతలు

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మాజీ ఎమ్మెల్సీ బీఆర్ఎస్‌లో పార్టీలో చేరిన జీవన్ రెడ్డికి కెసిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడంతో నిర్మల్ నేతలు మంగళవారం ఆయన కలుసుకున్నారు. జగిత్యాల వెళ్లిన నేతలు సన్మానం చేసి నిర్మల్ రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా సమన్వయకర్త రామకృష్ణారెడ్డి పట్టణ అధ్యక్షులు మార్గొండ రాము పార్టీ నాయకులు జీవన్ రెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



---

## డబ్బులు ఇవ్వలేదని దారుణ హత్య



- రాడ్‌తో దాడి చేసిన నిందితుడి అరెస్ట్
- దండేపల్లి మండలంలో విషాదం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడి మృతి
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ ప్రకాష్

**దండేపల్లి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

డబ్బులు ఇవ్వడానికి నిరాకరించినందుకు కోపంతో ఊగిపోయిన ఓ వ్యక్తి, దంపతులపై ఇనుప రాడ్‌తో దాడి చేసి ఒకరి మరణానికి కారణమైన ఘటన దండేపల్లి మండలం ముత్యంపేటలో కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఏసీపీ ప్రకాష్ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ముత్యంపేట గ్రామానికి చెందిన బిల్లా శంకరయ్య, అతని భార్యను నిందితుడు కనకయ్య డబ్బులు అడిగి వేధించాడు. అయితే వారు డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, కనకయ్య ఆవేశంతో ఇనుప రాడ్‌తో వారిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శంకరయ్యను వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటన అనంతరం పరారైన నిందితుడు కనకయ్యను ఎల్లారం గ్రామ సమీపంలో పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

---



### ప్రమాదాలు జరుగకుండా

## రక్షణ చర్యలు తీసుకోవాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత**

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

పరిశ్రమలలో ప్రమాదాలు జరుగకుండా పరిశ్రమల యజమానులు రక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ పరిశ్రమను ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల రక్షణపై ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ నిజామాబాద్ డిప్యూటి చీఫ్ ఇన్ స్పెక్టర్ సీ.హెచ్ లక్ష్మి కుమారి ఎస్పి ఎంవైస్ ప్రెసిడెంట్ ఎ కే మిశ్రా తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్మాగారాలలో భద్రత ప్రమాణం పాటిస్తూ ప్రమదళ్ళు జరగకుండా యజమన్యులు అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమలలో పని చేసే కార్మికుల భద్రత దృష్ట్యా ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు సంబవిస్తే వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలలో నిలువ వుండే క్లోరిన్, యాసిడ్ వంటి విషపూరీత పదార్థాలు లికేజి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నికల్ నిపుణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోజనరల్ మేనేజర్ గిరి,సేఫ్టి మేనేజర్ ఆర్ శ్రీనివాస్, జి.ఎం. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

---



## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## బావిలో పడ్డ పిల్లి కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

**మంచిర్యాల, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణంలోని మేదరివాడలో ఓ పిల్లి ప్రమాదవశాత్తు బావిలో పడిపోవడంతో, యజమాని పోలీసుల సాయం కోరాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగి, మూడు గంటల పాటు శ్రమించి నిచ్చెన సాయంతో పిల్లిని సురక్షితంగా బయటకు తీశారు. ఈ ఘటనపై స్థానికులు అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు. అయితే, బావిలో పడిన మూగజీవాలను రక్షించేందుకు సామాన్యులు సాహసాలు చేయవద్దని, ముఖ్యంగా పాడుబడ్డ బావుల్లోకి దిగవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని దన్నూర్ (బి) గ్రామ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధనుర్వి గ్రామ సర్పంచ్ రోహిణితో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజుచోపిడే హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్య ప్రదర్శన చేసి అలరించారు.విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలని కోరారు.

### అకాల వర్షం ఈదురుగాలతో

## విద్యుత్ శాఖకు నష్టం

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మంగళవారం మండలంలో కురిసిన అకాల వర్షాల వల్ల విద్యుత్ శాఖకు రూ.5లక్షల 50 వేల మేరకు నష్టం సంభవించిందని ఆదిలాబాద్ విద్యుత్ శాఖ డిఈ ఈదన్న తెలిపారు. మంగళవారం భారీఈదురు గాళ్లతో పాటు వర్షం కురవడంతో 22 విద్యుత్ స్తం భాలు విరిగిపోయినట్టు సమాచారం వచ్చిందన్నారు. అయితే విద్యుత్ స్తంభాలు విరిగిన చోట కొత్త స్తంభాలను వేయడం జరుగుతుందని తెలిపారు .మరల పెళ్లి రూట్‌లో విద్యుత్ సరఫరాకు తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడి లక్ష్మణ్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సబ్ స్టేషన్ స్థలాన్ని మంగళవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి శేష రావు సంబంధిత డిఈఏడీలతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సబ్ స్టేషన్ కోసం కొనుగోలు చేసి ఇచ్చిన 20 గుంటల భూమిని జిల్లా అధికారులకు చూపించారు. దీంతో త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని గ్రామస్తులకు వివరించారు. ఆయన వెంట గ్రామ పెద్దలు ఉన్నారు.



## ఎండలపై అప్రమత్తంగా ఉండాలి

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

ఎంత తీవ్రత పట్ల ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం మండలంలోని చింతగూడ, బలగల గ్రామ శివారులో ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనుల కూలీలు, వారి హాజరు, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎండల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని, సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోనాల గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం.. అందుబాటులోకి 'స్టీల్ బ్యాంక్'

**బోథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

ఆదర్శవంతమైన గ్రామంగా సోనాలను తీర్చిదిద్దేందుకు గ్రామస్తులు చేపడుతున్న కార్యక్రమాలు జిల్లా స్థాయి చర్చకు దారితీస్తున్నాయి. ప్లాస్టిక్ రహిత గ్రామం లక్ష్యంగా, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న సోనాల గ్రామ ప్రతినిధులు, మంగళవారం ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్‌ను కలిసి తమ గ్రామ అభివృద్ధి, భద్రతా పరమైన అంశాలపై చర్చించారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించామని, దీనికి ప్రత్యామ్నాయంగా 'స్టీల్ బ్యాంక్'ను ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు ఎస్పీకి వివరించారు. శుభకార్యాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్



వస్తువులను అందజేస్తున్నామని తెలిపారు. అలాగే, గ్రామంలో నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఒక పోలీస్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయాలని ఎస్పీని కోరారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ, త్వరలోనే సోనాల గ్రామాన్ని సందర్శిస్తానని, అక్కడ పరిస్థితులను పరిశీలించి పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని, ప్రధానంగా హెల్మెట్ వాడకాన్ని ప్రోత్సహించాలని ఎస్పీ సూచించారు. దీనిపై స్పందించిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీ చేస్తామన్నారు.

# సేవలో అంకితభావంతో పనిచేయండి

**ఆర్డీఓకు కలెక్టర్ ఆదేశం**

**కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీఓ జగదీశ్వర్ రావు**

**రెవెన్యూ శాఖ కార్యకలాపాల్లో సమర్థత, పారదర్శకత ఉండాలని కలెక్టర్ రాజర్షి షా సూచన**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి. జగదీశ్వర్ రావు, మంగళవారం కలెక్టర్ రాజర్షి షాను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. రెవెన్యూ విభాగం కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు పారదర్శకంగా చేరవేయడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా చొరవ చూపాలని ఆదేశించారు.

### గొంతు ఎండిన కాలనీ

# కార్యాలయం మెట్లెక్కిన మహిళలు

- భీమిని మండలంలోని బారేగూడెంలో నీటి ఎద్దడి
- నాలుగు రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని వైనంపై ఆవేదన



**భీమిని, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మా కాలానికి నీళ్లు రావడం లేదంటూ మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట మహిళలు మంగళవారం బైఠాయించారు. మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని బారేగూడెం గ్రామంలోని ఎస్సీ కాలానికి చెందిన వార్డు మెంబర్ కోట.మల్లక్క, దుర్గం వనిత ఇద్దరు మహిళలు అధికారుల కోసం కార్యాలయం మెట్లెక్కారు. గత వారం రోజులుగా నీళు రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై అధికారులకు విన్నవించేందుకు నాలుగు రోజులుగా కార్యాలయానికి వస్తున్నట్లు తెలిపారు. మా నాలుగు ఇండ్లకు నీళ్లు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ కార్యాలయంలో ఉన్న అధికారులు గమనించి లోనికి పిలిచి సమస్యను తెలుసుకున్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో చాలకాలం తర్వాత కార్మికులు సమ్మెకు దిగుతున్నారు. ఆర్టీసీ సంస్థ రక్షణ, సమస్యల పరిష్కారమే ఏజెండాగా తెలంగాణ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో బుధవారం నుంచి సమ్మెకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా రవాణా సంస్థ పై భారం పడనుంది. మహిళల ఉచిత ప్రయాణంపై ప్రభావం పడనుంది.

**పెరిగిన పని భారం... ఒత్తిడిలో కార్మికులు**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే డిపో ఉంది. ఆసిఫాబాద్ డిపో నుంచి ఆర్టీసీ యజమాన్యం ప్రతీ రోజు అన్ని రూట్లలో 81 షెడ్యూళ్లు 89 బస్సులను ఆయా పట్టణాలు, గ్రామాలు, శివారు గ్రామాలకు బస్సు సర్వీసులు నడుపుతోంది. సగటున ప్రతీ రోజు 33,700 కిలో మీటర్లు ఆర్టీసీ బస్సులు సేవలు అందిస్తుండగా ఇందులో 30 వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ప్రతీరోజు డిపోకు 20 లక్షల రూపాయల ఆదాయం సమకురుతోంది. డిపోల్లో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లతో పాటు ఇతర సిబ్బంది మొత్తం 325 మంది పనిచేస్తున్నారు. అయితే ఖర్చులు తగ్గించుకునేందుకు ఆర్టీసీ యాజమాన్యం టిమ్స్ డ్యూటీలు పెంచుతూ ఇబ్బంది పెడుతోందని జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎనిమిది గంటల డ్యూటీకి బదులు 12 నుంచి 16 గంటల దాకా పనిచేయిస్తున్నారని స్పెషల్ ఆఫ్ కూడా ఇవ్వడంలేదని జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు. పెరిగిన పనిభారం, విరామం లేకుండా పనిచేయాల్సి రావడంతో డ్రైవర్లు, కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారంటున్నారు. మరోవైపు బస్సుల్లో 55 మంది ప్రయాణించాల్సి ఉండగా మహలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక 80 నుంచి 100 మంది దాకా ప్రయాణిస్తున్నారు. దీంతో కండక్టర్లతో పాటు డ్రైవర్లు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిలక్స్, సూపర్ లగ్జరీ బస్సుల డ్రైవర్లకే టికెట్ ఇచ్చే బాధ్యత ఉండటంతో వాహనం నడుపుతూ టికెట్‌లు ఇవ్వాల్సి రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనిబారంతో కార్మికులు మానసికంగా, ఇబ్బంది పడుతున్నారని వాపోతున్నారు. ఆర్టీసీని రక్షించుకోవడం సమస్యలు పరిష్కరించుకోవాలన్న లక్ష్యంతో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు సమరానికి సన్నద్ధం అయ్యారు. బుధవారం నుంచి సమ్మెలో పాల్గొనేందుకు ఆసిఫాబాద్ డిపో పరిధిలోని కార్మికులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇది వరకే సమ్మెకు సంబంధించిన నోటీసులను అధికారులకు అందజేశారు.




### 50 కిలోల నకిలీ

## పత్తి విత్తనాలు పట్టివేత

**వేమనపల్లి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

వేమనపల్లి మండలంలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల వ్యవహారాన్ని పోలీసులు గుట్టురట్టు చేశారు. ప్రాణహిత నది నుంచి నెన్నెల మండలానికి తరలిస్తున్న 50 కిలోల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా ఈ నకిలీ విత్తనాలు లభ్యమయ్యాయి. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణస్వామి, భాస్కర్, దుర్గయ్య, సాయి కిరణ్‌లను అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్ తెలిపారు.

### వీధి కుక్కల దాడిలో

## 11 గొర్రె పిల్లలు హతం

**ఖానాపూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

వీధి కుక్కల దాడిలో 11 గొర్రె పొట్టేలు పిల్లలు చనిపోయిన ఘటన ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామానికి చెందిన అప్పుల రాజన్న మంగళవారం ఉదయం గొర్రెల పాకలో గొర్రెల పొట్టేలు పిల్లలను ఉంచి మిగితా గొర్రెలను మేతకు అటవీ ప్రాంతానికి తీసుకుపోయాడు. మధ్యాహ్నం మేతకు తీసుకువెల్లిన గొర్రెలను ఇంటి వద్ద ఉన్నగొర్రెల పాకాలకు తీసుకువచ్చే సరికి వీధి కుక్కలు పోయి 11 గొర్రెల పొట్టేలు పిల్లలను చంపేశాయి. మరిన్ని గొర్రెలను గాయపర్చడంతో గొర్రెల కాపరి రాజన్న రోదిస్తున్నాడు. వాటి విలువ దాదాపు లక్ష యాభై వేల రూపాయలు నష్టపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు. ఒక పక్క వీధి కుక్కల బెడదా.. మరో పక్క కోతుల బెడదాతో ప్రజలు వణుకుతున్నారు. వాటి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.





## గ్రాడ్యుయేషన్ డే
# చిన్నారుల భవిష్యత్తుకు తొలిమెట్టు






- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- 8వ పోషణ్ పక్వాడాలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ వేడుకలు...
- చిన్నతనం నుంచే పౌష్టికాహారం, మంచి అలవాట్లు అలవరచుకోవాలి ఉద్బోధ..
- ఆదిలాబాద్ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

8వ పోషణ్ పక్వాడా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాహార స్టాల్‌లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల కోసం సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్న ఆయన, పోషణ్ పక్వాడా ఉద్దేశాలను వివరిస్తున్న తీరును అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, పోషణ్ పక్వాడా వంటి కార్యక్రమాలు సమాజంలో అవగాహన పెంచడానికి దోహదపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందిస్తున్న సేవలను అభినందించారు. చిన్నారులకు పునాది దశలోనే మంచి అలవాట్లు, సరైన ఆహారం అందించడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తే మంచిదన్నారు. నేటి గ్రాడ్యుయేషన్ డే కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇదొక తొలి అడుగు అని కలెక్టర్ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, వివిధ ప్రాజెక్టుల సిడిపిఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, జిల్లా యంత్రాంగం అధికారులు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'రహ్‌వీర్' ద్వారా రూ. 25వేల పారితోషికం

### కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను ప్రోత్సహించేం దుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రహ్‌వీర్ పథకం ద్వారా రూ. 25వేల నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తం గా ప్రతీ సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. ఈ సమయంలో బాధితు లకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని తెలిపారు. కానీ కొంతమంది పౌరులు పోలీసు కేసులు ఉండవ చ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారన్నారు. ఈ భయాలను తొలగిం చేందుకు కేంద్ర ప్రభుత్వం రహ్‌వీర్ పథకం అమలు చే స్తోందని పేర్కొన్నా రు. ఈ పథకం ప్రకా రం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25వేల నగదు ప్రోత్సా హకంతో పాటు ప్రశంసాపత్రం అందజేస్తాం ని వివరించారు. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాం టి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్సు సేవలకు సమాచారం ఇవ్వాలని సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతీపౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలు కాపాడటంలో భాగస్వాములు కావాలని ఎస్పీ కోరారు.



## నిర్మల్ కోటలో
# 'రహస్య' గర్భం

- వెలుగుచూసిన 200 మెట్ల పురాతన బావి
- శత్రువుల నుంచి తప్పించుకునేందుకు సైనిక వ్యూహంగా ఉపయోగపడిన కట్టడం?
- అందరినీ అబ్బురపరుస్తున్న నిమ్మలనాయుడు పాలన నాటి అద్భుతమైన నిర్మాణ శైలి..
- నిమ్మలనాయుడు కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని చరిత్ర పరిశోధకుల విజ్ఞప్తి

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

చరిత్ర గర్భంలో ఎన్నో రహస్యాలను దాచుకున్న నిర్మల్ కోట, మరో అద్భుతమైన నిర్మాణాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. నిమ్మలనాయుడు పాలనలో వెలిసిన ఈ కోటలో, సముద్ర మట్టానికి సుమారు 500 మీటర్ల ఎత్తున ఒక రహస్య మెట్ల బావిని స్థానికులు, చరిత్ర పరిశోధకులు గుర్తించారు. సాహితీవేత్త అబ్బడి రాజేశ్వర్ రెడ్డితో కలిసి కోటను సందర్శించిన సందర్భంగా ఈ చారిత్రక కట్టడం వెలుగులోకి వచ్చింది. సుమారు 200 మెట్లతో, అత్యంత వ్యూహాత్మకంగా నిర్మించిన ఈ బావిని పరిశీలిస్తుంటే, అప్పట్లో ఇది కేవలం నీటి అవసరాలకే కాకుండా, యుద్ధ తంత్రంలో భాగంగా శత్రువుల దాడుల నుంచి తప్పించుకోవడానికి, తిరిగి ఎదురుదాడి చేయడానికి 'సైనిక రహస్య స్థావరంగా' వాడి ఉండవచ్చని చరిత్ర నిపుణులు అంచనా వేస్తున్నారు. నిర్మల్ కోటలు, గడ్లకు ప్రసిద్ధి చెందింది. అటువంటి చారిత్రక వైభవం కలిగిన ఈ ప్రాంతంలో తాజాగా బయటపడిన ఈ మెట్ల బావి, పర్యాటక రంగంలో కొత్త ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ పురాతన కట్టడాన్ని పరిరక్షించి, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని చరిత్ర ప్రేమికులు కోరుతున్నారు.

# నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి







- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- నేరెడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్‌లో వరద నిల్వ ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- స్కూళ్లు, హాస్టళ్ల వద్ద డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులకు కఠిన ఆదేశాలు
- వాహనదారులకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి వద్ద మార్పులు చేపట్టాలని సూచన

**నేరడిగొండ, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని పలు మండలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల తలెత్తుతున్న సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నేరెడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలాల్లోని పలు వరద నీటి నిల్వల బ్లాక్ స్పాట్‌లను ఉన్నతాధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించి, నివారణకు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా నేరెడిగొండ మండలంలోని కిష్టాపూర్ వే బ్రిడ్జినీ కలెక్టర్ పరిశీలించి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా, అవసరమైన మార్పులు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇచ్చోడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న కాలువ నిర్మాణాన్ని, గత వర్షాకాలంలో వర్షపు నీరు భారీగా వచ్చి చేరుతున్నట్లు గుర్తించి, దానికి అవసరమైన పరిష్కార మార్గాలను అధికారులతో చర్చించారు. అనంతరం గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్ గ్రామ పరిధిలో గల ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను అధికారులు తనిఖీ చేసి, హాస్టల్ ఆవరణలోకి నీరు చేరడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సమస్యకు ప్రధాన కారణమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో డిపిఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ట్రైబర్ ఈఈ తనాజీ, జిల్లా ఎస్సీ అభివృద్ధి సంక్షేమ అధికారి సునీత, తహసీల్దార్లు కలిమ్, ఇమ్రాన్ ఖాన్, కవిత, ఎంపిడిఓలు రవీందర్, శేఖర్, డిప్యూటీ ఈఈ రాజేష్, కేఎన్ఆర్, జాతీయ రహదారి విభాగం ప్రతినిధులు శాలిని, సుకుమార్, సోమా నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భూగ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉంది. వాతావరణ మార్పుల వల్ల అనేక దేశాల్లో నీటి కటకట ఏర్పడుతున్నది. అంతేకాదు, అంటార్కిటికాలో మంచు వేగంగా కరుగుతున్నది. ఈ పరిణామం, యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. సముద్రాల్లో ఆటుపోట్లు ఎక్కువయ్యాయి. వరదలు సంభవిస్తున్నాయి. కొన్ని దేశాల్లో కరువు వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం పర్యావరణంపై కూడా పడుతున్నది. ఈ ప్రభావం సృష్టిలోని ప్రతి జీవిపై పడుతున్నది. అంతరించిపోతున్న జాబితాలోకి అనేక జీవులు చేరుతున్నాయి. అంతిమంగా ఆహార భద్రత పెను ముప్పు కూడా పొంచి ఉంది. ఇదంతా వాతావరణ మార్పుల్లో భాగమే అంటున్నారు శాస్త్రవేత్తలు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 13 మిలియన్ హెక్టార్లకు పైగా అడవులు నాశనం అవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దాంతో ఏడాదికేడాది అడవుల విస్తీర్ణం తరిగిపోతున్నది. ఫలితంగా పర్యావరణం దెబ్బతింటున్నది. అకాల వర్షా లు, వరదలు ఇవన్నీ పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్న ఫలితంగా సంభవిస్తున్న దుష్పరిణామాలే. జీవ వైవిధ్యం దెబ్బతినడం కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది.



సయ్యద్ కరీం
ఎడిటర్ - ప్రభాత సమాచారం

# భూగ్రహాన్ని పరిరక్షించుకుందాం

భూగ్రహం ఒక అద్భుతమైన ప్రదేశం. ఈ అనంత విశ్వంలో భూగ్రహానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం జీవం ఉన్న ఏకైక గ్రహం భూమే. అయితే భూమి మీద కేవలం మనుషులే కాదు. జంతువులు, పశు పక్ష్యాదులు కూడా ఉంటాయి. కాగా, అపురూపంగా చూసుకోవాల్సిన అందమైన భూగోళాన్ని మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆగమాగం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భూ గ్రహాన్ని రక్షించుకోవాలన్న ఉద్యమాలు పుట్టాయి. ఇందులో భాగంగా 1970లో అమెరికాలో పర్యావరణ పరిరక్షణ కోసం ఒక భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన అప్పట్లో యావత్ అమెరికా సమాజాన్ని కదలించింది. ఈ నేపథ్యంలో 1970 ఏప్రిల్ 22న తొలిసారి ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. ఎర్త్ డే ప్రధాన లక్ష్యం పర్యావరణంపై ప్రజల్లో అవగాహన పెంచడం. అలాగే కాలుష్యం, చెట్ల నరికివేత, ప్లాస్టిక్ భూతం ఇటువంటి అన్ని అంశాలపై ప్రజలను అప్రమత్తం చేయడం.

**వాతావరణంలో పెనుమార్పులు**

ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. వాతావరణ మార్పుల వల్ల అనేక దేశాల్లో నీటి కటకట ఏర్పడుతున్నది. అంటార్కిటికాలో మంచు వేగంగా కరుగుతున్నది. ఈ పరిణామం, యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. సముద్రాల్లో ఆటుపోట్లు ఎక్కువయ్యాయి. వరదలు సంభవిస్తున్నాయి. కొన్ని దేశాల్లో కరువు వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం పర్యావరణంపై కూడా పడుతున్నది. ఈ ప్రభావం సృష్టిలోని ప్రతి జీవిపై పడుతున్నది. అంతరించి పోతున్న జాబితాలోకి అనేక జీవులు చేరుతున్నాయి. అంతిమంగా ఆహార భద్రత పెను ముప్పు కూడా పొంచి ఉంది. ఇదంతా వాతావరణ మార్పుల్లో భాగమే అంటున్నారు శాస్త్రవేత్తలు. వాతావరణ మార్పులు ప్రపంచాన్ని హడలెత్తిస్తున్నాయి. భూతాపం ఏడాపెడా పెరిగిపోతున్నది. ప్రస్తుత పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తే, 50 సంవత్సరాలకు ఒకసారి వచ్చే తీవ్రమైన వడగాడ్పులు, నిప్పులు కురిపించేంతటి ఉష్ణోగ్రతలు ఇకనుంచి పదేళ్లకోసారి వచ్చే అవకాశాలున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూగోళంపై అనేక అనర్థాలు సంభవిస్తున్నాయి. భూగోళంపై అనేక పచ్చటి ప్రదేశాలు, కాలక్రమంలో ఎడారులుగా మారే ప్రమాదం ఉంది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే, ఆహార భద్రత ముప్పు కూడా పొంచి ఉంది. చివరకు ప్రజలకు తినడానికి తిండి కూడా దొరకని పరిస్థితులు వచ్చినా ఆశ్చర్యపోనక్కర లేదంటున్నారు. పర్యావరణ పరిరక్షణలో అడవులది కీలక పాత్ర. అయితే పట్టణీకరణ పెరగడంతో అడవుల విస్తీర్ణం తగ్గుతున్నది. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితమైన అంశం కాదు. అన్ని దేశాల్లోనూ ఉన్నదే. పట్టణీకరణతో పాటు అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న అనేక ప్రాజెక్టులు అడవుల విస్తీర్ణం తగ్గడానికి కారణమవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాదీ 13 మిలియన్ హెక్టార్లకు పైగా అడవులు నాశనం అవుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దాంతో ఏడాదికేడాది అడవుల విస్తీర్ణం తరిగిపోతున్నది. ఫలితంగా పర్యావరణం దెబ్బతింటున్నది. అకాల వర్షాలు, వరదలు ఇవన్నీ పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్న ఫలితంగా సంభవిస్తున్న దుష్పరిణామాలే. జీవ వైవిధ్యం దెబ్బతినడం కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. పర్యావరణం దెబ్బతిన్న ప్రభావం... భూతాపం పెరుగుతున్నది. ఈ అన్ని కారణాలతో చివరకు 2050 నాటికి నాలుగింట ఒక వంతు జీవరాశులు అంతరించిపోయే ప్రమాదం ఉందంటున్నారు సైంటిస్టులు.

**ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత..**

మనిషి బతకడానికి ఆహారం ఎంత అవసరమో నీరు కూడా అంతే అవసరం. మనిషి ఆరోగ్యంగా బతకడానికి సురక్షిత నీరు మరీ ముఖ్యం. సురక్షిత నీరు అందకపోతే మనుషులు రోగాల పాలవుతారు. ప్రాణాలు కొడిగట్టి పోతాయి. ప్రపంచవ్యాప్తంగా సురక్షిత నీటికి కోట్లాది మంది దూరంగా ఉన్నారు. ప్రపంచ జనాభాలో దాదాపు 26 శాతం మంది సురక్షిత తాగునీటికి నోచుకోవడం లేదని లెక్కలు తేల్చి చెబుతున్నాయి. ఇంతకంటే దారుణం ఇంకేముంటుంది? ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం మధ్య ఆఫ్రికా, తూర్పు ఆసియా, దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు పర్యావరణ మార్పుల కారణంగా సీజనల్ వారీ నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. పశ్చిమాసియా, సహారా పరీవాహక ప్రాంతాల భవితవ్యం రానున్న రోజుల్లో మరింత దుర్భరం కానుందని నీటి ఎద్దడిపై ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక హెచ్చరించింది. నీటి ఎద్దడికి దాదాపుగా ఏ దేశమూ మినహాయింపు కాదు. అయితే నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న జాబితాలో ఆఫ్రికా దేశాలు ముందున్నాయి. ఆఫ్రికాలోని అనేక దేశాల్లో ఇప్పటికీ సురక్షిత మంచినీరు ప్రజలకు అందడం లేదు. అభివృద్ధిలో వెనకబడిన దేశాల్లో నీటి కొరత తీవ్రంగా ఉందని లెక్కలు చెబుతున్నాయి.

**అంతరించిపోతున్న అనేక జీవజాతులు..**

ప్రపంచ వ్యాప్తంగా ఇటీవలి కాలంలో అనేక జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా అంతరించిపోయే జాబితాలో ఏనుగులు, పులులు, కొన్ని రకాల కోతులు కూడా ఉన్నాయి. గత 50 ఏళ్లుగా అనేక రకాల వన్యప్రాణుల సంఖ్య కూడా బాగా తగ్గింది. చైనీస్ సాలమండర్స్ కూడా ఈ జాబితాలో ఉంది. సాలమండర్స్ మాంసం కోసం ఇటీవలి కాలంలో వేట ఎక్కువైంది. దాంతో చైనీస్ సాలమండర్స్ సంఖ్య గణనీయంగా తగ్గిపోతున్నది. వీటితోపాటు అంతరించిపోయే జాబితాలో మరికొన్ని జీవ జాతుల పేర్లు కూడా ఉన్నాయి. ఇందులో అమూర్ చిరుత ముఖ్యమైనది. అమూర్.. ఇదొక అరుదైన చిరుత. తూర్పు రష్యా అడవులను ఆవాసాలుగా చేసుకుని అమూర్ చిరుతలు బతుకుతుంటాయి. అమూర్ చిరుత చర్మానికి మార్కెట్‌లో డిమాండ్ ఉంది. దాంతో వేటగాళ్లు వీటిని ఎడాపెడా చంపేస్తున్నారు. ఈ జాబితాలో ఉన్న మరో జీవి.. నల్లటి ఖడ్గమృగం. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇవి కేవలం ఐదు వేలు మాత్రమే ఉన్నాయి. వీటి కొమ్ములను అక్రమ రవాణా చేసి వేటగాళ్లు కోట్లు సంపాదిస్తున్నారు. ఈ జంతువులు అంతరించిపోవడానికి కారణం కూడా వేటగాళ్లే. బోర్నియన్ ఒరాంగుటన్.. అంతరించిపోతున్న జాబితాలో ఉన్న మరో జీవి ఇది. ఆగ్నేయాసియా దేశాల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. సుమత్రా ఏనుగులు.. ప్రమాదపు అంచుల్లో ఉన్న జీవజాతుల్లో ఇదొకటి. బోర్నియో, సుమత్రా దీవుల్లో అడవుల నరికివేత కారణంగా సుమత్రా ఏనుగులు అంతరిస్తున్నాయి. వీటి సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా 1500కు మించదు. వీటితో పాటు గతంలో మనం ప్రతిరోజూ చూసే పిచ్చుకలు కూడా అంతరించిపోతున్నాయి. మన పెద్దవాళ్ల జ్ఞాపకాల్లో పిచ్చుకలు తప్పకుండా ఉంటాయి. ఒకప్పుడు ఆకాశం వైపు చూస్తే గాల్లో ఎగిరే పిచ్చుకలు కనిపించేవి. పల్లెల్లో, పంటచేలల్లో, ధాన్యపు రాశుల చుట్టూ పిచ్చుకలు బాగా సందడి చేసేవి. ఇప్పుడు ఆ పిచ్చుకలూ లేవు అలాగే ఆ సందడీ లేదు. పిచ్చుకలు మాయమవుతున్నాయి. పరిమితికి మించిన సెల్ తరంగాల రేడియేషన్ కారణంగా పిచ్చుకలు అంతరించిపోతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పిచ్చుకలు సహజంగా మిడతలకు శత్రువులు. ప్రకృతిలో పిచ్చుకలు కనుమరుగు కావడంతో మిడతల దండు రెచ్చిపోతున్నది. మానవాళిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అనేక సదుపాయాలను అందుబాటులోకి మన ముంగిటకు తెస్తున్న విషయాన్ని ఎవరూ కాదనరు. అయితే మోడర్న్ టెక్నాలజీ మరోకోణంలో దుష్ఫలితాలకు దారితీస్తున్నది. ప్రస్తుతం భూమి మీద సజీవంగా ఉన్న జీవ జాతులు కేవలం కోటిన్నర లక్షలే అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక చెట్టును నరికితే ఆ ప్రభావం అనేక పక్షులు, జంతువులపై ఉంటుంది.




ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

# మలబద్ధకానికి చక్కటి ఆహారం



ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మలబద్ధకం ఒకటి. ప్రతిరోజూ ఉదయం సాఫీగా విరేచనం కాకపోవడం రోజంతా చికాకుగా, అసౌకర్యంగా అనిపించేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, తలనొప్పి, వికారం వంటి అనేక ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ప్రధాన కారణం సరైన పోషకాహారం, ముఖ్యంగా ఫైబర్ (పీచుపదార్థం) తీసుకోకపోవడమేనని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సమస్యకు మన వంటగదిలోనే సులభమైన పరిష్కారం ఉంది. ఫైబర్ అధికంగా ఉండే కొన్ని రకాల కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాంటి ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### 1. పాలకూర



పాలకూరలో ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇందులో కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలానికి బరువును జోడించి, ప్రేగుల ద్వారా వేగంగా కదిలేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పాలకూరలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, విరేచనాన్ని సులభతరం చేస్తుంది. పాలకూరను పచ్చిగా సలాడ్లలో, వండిన కూరగా లేదా స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు.

### 2. బ్రోకోలీ

బ్రోకోలీని ఒక 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు. ఇందులో పోషకాలతో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇందులో ఉండే కరగని ఫైబర్ శరీరంలోని వ్యర్థాలను వేగంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. బ్రోకోలీ తినడం వల్ల ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణక్రియకు చాలా అవసరం. బ్రోకోలీని ఆవిరిపై ఉడికించి లేదా వేయించి భోజనంలో చేర్చుకోవచ్చు.

### 4. చిలగడదుంప

రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో కరిగే, కరగని ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మలాన్ని మృదువుగా చేసి, సాఫీగా బయటకు వెళ్లేలా చేస్తాయి. చిలగడదుంపలలో నీటిశాతం కూడా అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ హైడ్రేట్‌గా ఉంటుంది. విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని ఉడికించి, కాల్చి లేదా కూరగా వండుకుని తినవచ్చు.

### 4. క్యారెట్



సంవత్సరం పొడవునా లభించే క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలానికి బల్క్‌ను చేరిస్తే, కరిగే ఫైబర్ నీటిని పీల్చుకుని మలాన్ని మృదువుగా చేస్తుంది. దీంతో విరేచనం సులభంగా అవుతుంది. క్యారెట్లలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిని పచ్చిగా లేదా సూప్‌లు, సలాడ్లలో చేర్చుకోవచ్చు.

### 5. క్యాబేజీ

క్యాబేజీలో ఫైబర్, నీటిశాతం రెండూ ఎక్కువగా ఉంటాయి. ఈ రెండింటి కలయిక ప్రేగుల కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఫైబర్ మలానికి బరువు చేరిస్తే, నీటిశాతం మలాన్ని మృదువుగా ఉంచుతుంది. క్యాబేజీలోని యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి కూడా సహాయపడతాయి. క్యాబేజీని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ద్వారా ఫైబర్ లోపాన్ని అధిగమించవచ్చు.

## పెద్ది షూటింగ్ ఫినిష్..

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సినిమా 'పెద్ది' తాజాగా ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు. మరో ఆరు రోజుల్లో మొత్తం షూటింగ్ పూర్తవుతుందని తెలిపారు. మూవీ సెట్‌లో తనతో కలిసి చరణ్ తీసిన సెల్ఫీని అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫొటోకు క్షణాల్లోనే వేల 'లైక్'లు వచ్చాయి. కామెంట్లు కూడా వెల్లువెత్తాయి. ఈ సినిమా జూన్‌లో థియేటర్లలోకి రానుంది. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు.ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ఓ రేంజ్‌లో కసరత్తులు జరిగినట్టు తెలిసింది. ప్రత్యేక గీతాన్ని కూడా లాస్ట్ షెడ్యూల్‌లో షూటింగ్ చేయనున్నట్లు సమాచారం. ఈ పాట విషయంలో ఇప్పటికే పలువురి హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. పూజాహెగ్డే, శ్రీలీల, సమంత, మృణాల్ ఠాకూర్, మానస వారణాసి, ఆయేషా ఖాన్.. ఇలా జాబితా పెద్దదే. వీరిలో ఎవరో ఒకరు నటించాల్సి ఉందంటూ ప్రచారం జరిగింది. కానీ, దీనిపై చిత్ర బృందం ఇప్పటి వరకూ స్పందించలేదు. దీంతో మరో రూమర్ చక్కర్లు కొడుతోంది. 'విరూపాక్ష', 'అఖండ 2' తదితర చిత్రాల ఫేమ్ సంయుక్త.. 'పెద్ది'లోని స్పెషల్ సాంగ్‌లో చరణ్ సరసన ఆడిపాడనుందంటూ తాజా సమాచారం. దీనిపైనా అధికారిక ప్రకటన లేదు. మరి, ఈ ప్రత్యేక గీతం అవకాశం ఎవరికి దక్కిందో తెలియాలంటే వేచి చూడాల్సిందే








కన్నడ చిత్ర పరిశ్రమను మరో స్థాయికి తీసుకెళ్లిన సినిమాలు 'కేజీయఫ్ 1', 'కేజీయఫ్ 2'. వీటి కథ, అందులోని యాక్షన్‌కు సినీ ప్రియులు ఫిదా అయిపోయారు. అందుకే ఈ హిట్ ఫ్రాంచైజీలో 'కేజీయఫ్ 3' కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎప్పటికైనా వస్తుందనే ఆశ ఉన్నా.. అది ఎప్పుడనే ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు. తాజాగా హీరో యశ్ కూడా దానిపై స్పష్టత ఇవ్వలేదుగానీ.. మూవీ తప్పకుండా ఉంటుందన్నారు. దానికి చాలా సమయం పడుతుందని ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే ఈ క్రేజీ సీక్వెల్ ఆలస్యానికి ఓ కారణంగా చెప్పారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ తో తరచూ మాట్లాడుతూనే ఉన్నానని, సరైన సమయంలోనే 'కేజీయఫ్ 3' ప్రారంభమవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతానికి మూడు భారీ చిత్రాల్లో నటిస్తున్నారు యశ్. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'టాక్సిక్' జూన్ 4న విడుదల కానుంది. నితీశ్ తివారీ రూపొందిస్తున్న 'రామాయణ' లో రావణుడిగా కనిపించనున్నారు యశ్. ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. ఫస్ట్ పార్ట్ ఈ ఏడాది దీపావళికి, సెకండ్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ప్రశాంత్ నీల్ విషయానికొస్తే.. ఎన్టీఆర్ హీరోగా ఓ పవర్‌ఫుల్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇది 2027 జూన్ 11న బాక్సాఫీసు ముందుకు వస్తుంది

## బాలయ్య సరసన కాజల్!

నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలయ్య, తన తదుపరి చిత్రం కోసం మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో జట్టు కట్టారు. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బ్లాక్‌బస్టర్ కావడంతో, ఈ కొత్త సినిమా NBK 111 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. నిజానికి ఈ సినిమాను ఒక పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కించాలని మేకర్స్ భావించారు. ఇందులో హీరోయిన్‌గా నయనతార పేరును కూడా అధికారికంగా ప్రకటించారు. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సినిమా స్క్రిప్ట్‌లో భారీ మార్పులు జరిగాయట. కథ మొత్తం మారిపోవడంతో, డేట్స్ సర్దుబాటు కాక నయనతార ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బాలయ్య సరసన నటించే ఆ కొత్త హీరోయిన్ ఎవరనే దానిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.నయనతార ప్లేస్‌లో ఇప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గోపీచంద్ మలినేని కాజల్‌ను సంప్రదించగా, ఆమె కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే బాలయ్య-కాజల్ కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' భారీ విజయాన్ని అందుకుంది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు బాగా నచ్చడంతో, సెంటిమెంట్ పరంగా కూడా కాజల్ అయితేనే కరెక్ట్ అని చిత్ర యూనిట్ భావిస్తోందట అందుకే ఆమెను ఫైనల్ చేసినట్లు టాక్. త్వరలోనే కాజల్ షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోకి తోడు, సక్సెస్‌ఫుల్ హీరోయిన్ కాజల్ కూడా తోడవ్వడంతో నందమూరి అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది. ఒకవైపు దర్శకుడు, మరోవైపు హీరోయిన్.. ఇద్దరూ బాలయ్యకు గతంలో హిట్స్ ఇచ్చిన వారే కావడంతో, ఈ సినిమా హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అధికారిక వివరాలు త్వరలోనే వెలువడనున్నాయి.

# అగ్ని గుండంలా ఆదిలాబాద్




## ప్రపంచంలోనే 'టాప్ 14' హాటెస్ట్ సిటీ!

- ఎల్డోరాడో వెదర్ నివేదికలో షాకింగ్ నిజాలు
- జిల్లాను దహిస్తున్న ఉష్ణోగ్రతలు
- నిప్పులు చెరుగుతున్న భానుడు
- పచ్చని అడవులు మాయం
- విదర్భ పొడి గాలులతో జిల్లాకు ముప్పు
- ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు
- మధ్యాహ్నం 12 దాటితే నిర్మానుష్యంగా మారుతున్న పట్టణాలు
- తాజాగా భీమారంలో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
- ప్రపంచ స్థాయిలో 'హీట్ వేవ్' డేంజర్ బెల్స్..
- అమెరికాకు చెందిన వాతావరణ సంస్థ ఎల్డోరాడో షాకింగ్ రిపోర్ట్
- అప్రమత్తమైన ఉమ్మడి జిల్లా అధికార యంత్రాంగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఆదిలాబాద్ ఇప్పుడు నిప్పుల కొలిమిగా మారింది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భానుడి భగభగలు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' వెల్లడించిన గణాంకాలు యావత్ జిల్లాను ఆందోళనకు గురిచేస్తున్నాయి.** ప్రపంచంలోనే అత్యంత వేడిగా ఉన్న మొదటి 14 నగరాల జాబితాలో ఆదిలాబాద్ చోటు సంపాదించుకోవడమంటే పరిస్థితి ఎంతటి ప్రమాదకర స్థితికి చేరుకుందో అర్థం చేసుకోవచ్చు. గతంలో దట్టమైన అడవులతో, పచ్చదనంతో చల్లగా అలరారిన ఆదిలాబాద్, నేడు ఎందుకు అగ్నిగుండంగా మారుతోంది? ప్రకృతి ప్రసాదించిన పచ్చదనాన్ని మానవ తప్పిదాలతో కోల్పోవడం ఒక ఎత్తయితే, పొరుగున ఉన్న విదర్భ సరిహద్దుల నుండి వీస్తున్న వేడి, పొడి గాలులు జిల్లాను నిప్పుల దగదగల్లోకి నెట్టేస్తున్నాయి. మధ్యాహ్నం వేళ రోడ్లపై అడుగు పెట్టాలంటేనే జనం భయపడుతున్నారంటే, ఈ ఉష్ణతాపం ప్రకృతి ప్రకోపానికి నిదర్శనంగా నిలుస్తోంది.

జిల్లా ప్రజలను ఉష్ణోగ్రతలు భయపెడుతున్నాయి. భానుడి భగభగలకు జిల్లా తల్లడిల్లుతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' విడుదల చేసిన తాజా గణాంకాలు జిల్లా ప్రజలను, యంత్రాంగాన్ని ఉలిక్కి పడేలా చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేడి ఉన్న 100 నగరాల జాబితాలో ఆదిలాబాద్ జిల్లా 14వ స్థానంలో నిల వడం ఆందోళన కలిగిస్తోంది.

**నిర్మానుష్యంగా రహదారులు..**

ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైగా నమోదు కావడంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ముఖ్యమైన పనులు తప్ప ఎవరూ బయటకు రాకపోవడంతో పట్టణాల్లోని రహదారులన్నీ మధ్యాహ్నం వేళ కర్ఫ్యూ తరహాలో నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. సోమవారం మంచిర్యాలలో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవ్వగా, కొత్తగూడెం, గద్వాల, నిర్మల్, నిజామాబాద్‌లలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. వాతావరణ శాఖ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. కేవలం భౌగోళిక కారణాలే కాకుండా, మానవ తప్పిదాలు కూడా ఈ వేడికి ప్రధాన కారణంగా మారుతున్నాయి. గత కొంత కాలంగా గణనీయంగా అటవీ విస్తీర్ణం తగ్గిపోతోంది. 2021లో 18,561 చదరపు కిలోమీటర్లుగా ఉన్న తెలంగాణ అటవీ విస్తీర్ణం 2023 నాటికి 18,456 చదరపు కిలోమీటర్లకు పడిపోయింది. ప్రధానంగా ఆదిలాబాద్, కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాల్లో పచ్చదనం తగ్గడం వల్ల సహజ సిద్ధమైన చల్లదనం మాయమైంది. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలోని విదర్భ ఉండటం వల్ల, అక్కడి నుంచి వచ్చే వేడి, పొడి గాలులు ఉష్ణోగ్రతలను అమాంతం పెంచుతున్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయాల్లో బయటకు రావద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మంగళవారం ఇద్దరు వడదెబ్బతో మృతి చెందారు. ప్రభుత్వం కూడా ఈ హీట్ వేవ్ పరిస్థి తుల దృష్ట్యా తగిన చర్యలు చేపట్టాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు వేస విలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. మొత్తానికి అమెరికాకు చెందిన ప్రముఖ వాతావరణ సంస్థ 'ఎల్డోరాడో వెదర్' విడుదల చేసిన వెదర్ రిపోర్ట్ చర్చనీయాంశంగా మారింది.

# ఎండల నుంచి ఉపశమనం.. రైతుకు కన్నీరు!



**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని వివిధ మండలాల్లో గతరాత్రి భీకరమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. నిన్నటి వరకు అధిక ఉష్ణోగ్రతలతో, ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరి అయిన జనానికి గత రాత్రి కురిసిన అకాల వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి కాస్త ఉపశమనం కలిగింది. అకస్మాత్తుగా ముంచుకొచ్చిన అకాల వర్షంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆకాశం మేఘావృతమై, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో అంత అతలాకుతలం అయింది. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉం దని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మార్కెట్ యార్డులో అమ్మకానికి సిద్ధం గా ఉంచిన శనగ పంట నిల్వలు వర్షానికి తడిసిపోయాయి. బోథ్, నేరడిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా వాతావరణంలో ఏర్పడిన మార్పుతో వేసవి కాలం కాస్త వర్ష కాలంగా మారిపోయింది. ఈదురు గాలులకు తోడుగా భారీ వర్షాలతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడటంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అకాల వర్షం ఈదురుగాలతో విద్యుత్ శాఖకు రూ.5 లక్షల 50 వేల నష్టం సంభవించిందని ఆదిలాబాద్ విద్యుత్ శాఖడి.ఈ ఈదన్న తెలిపారు. భారీగా ఈదురు గాళ్లతో పాటు వర్షం కురవడంతో 22 విద్యుత్ స్తంభాలు విరిగిపోయినట్టు సమాచారం వచ్చిందన్నారు. అయితే విద్యుత్ స్తంభాలు విరిగిన చోట కొత్త స్తంభాలను వేయడం జరుగుతుందని తెలిపారు. మరల పెల్లి గ్రామ రూట్‌లో విద్యుత్ సరఫరాకు తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అక్కడక్కడ కురిసిన వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మార్కెట్ యార్డుల్లో విక్రయానికి ఉంచిన శనగ కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. వర్షం నుంచి రక్షించేందుకు రైతులు టార్ఫిలిన్ కప్పినా పంట కుప్పల కిందకు వర్షపు నీరు చేరడంతో పంట నాణ్యత దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన పంటలో మొలకలు వచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలును అధికారులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. అకాల వర్షంతో మండలంలో రైతులు ఆరబెట్టిన జొన్న మొక్కజొన్న పంటలు తడిసిపో యాయని వాటిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కోరారు. మంగళవారం వర్షం కారణంగా ధన్నూర్ గ్రామంలో ఆరబెట్టిన జొన్న మొక్కజొన్న పంటలు తడిసిపోయాయి, తడిసిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆందోళన చెందవద్దని అధికారులతో మాట్లాడుతానని ప్రభుత్వం తప్పనిసరిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బైంసా డివిజన్‌లోని ఆయా మండలాల్లో మంగళవారం ఉదయం ఒక్కసారిగా వర్షం కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడినట్టు కుబీర్, కుంటాల, బైంసా, తానూర్, ముథోల్, దిల్వార్పూర్ నర్సాపూర్ మండలాల రైతులు తెలిపారు. దీంతో పంట కళ్ళల్లో ఆరబోసిన మొక్కజొన్న జొన్న పంట తడిసిపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లాలో మంగళవారం కురిసిన అకాల వర్షం పంట కళ్ళల్లో నిలువ చేసిన పంటలకు నష్టాన్ని కలిగించింది. జిల్లాలో ఇప్పటికి యాసంగిలో సాగుచేసిన మొక్కజొన్న, జొన్న, మిర్చి, పొద్దు తిరుగుడు పంటలు ఆరబోస్తున్న సమయంలో కురిసిన వర్షం రైతులకు ఇబ్బందులకు కలిగించింది. అసలే తేమ ఉన్న పంటలపై వర్షం కురవడం వాతావరణం చల్లగా మారిపోవడంతో పంటను రక్షించుకునేందుకు రైతులు పడరానికిపాట్లు పడుతున్నారు. కుంటాల నిర్మల్ నర్సా పూర్ ప్రాంతాల్లో వర్షం కురిసినట్టు రైతులు తెలిపారు. ఇప్పటికైనా కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు.

### తెలంగాణ జాగృతిలోకి

# బెల్లంపల్లి సీనియర్ నేత సబ్బని కృష్ణ

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత**

**సంస్థాగత బలోపేతానికి పిలుపు**

**క్షేత్రస్థాయిలో పార్టీని శక్తివంతం చేస్తానన్న సబ్బని కృష్ణ**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**



మంచిర్యాల జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బెల్లంపల్లి పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు సబ్బని కృష్ణ తెలంగాణ జాగృతిలో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కవిత ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, త్వరలో రాబోయే కొత్త రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా చేపట్టేందుకు సబ్బని కృష్ణ వంటి అనుభవజ్ఞులైన నేతలు కృషి చేయాలని సూచించారు. గతంలో ఎంసీపీఐ(యు)లో వివిధ బాధ్యతలు నిర్వహించిన సబ్బని కృష్ణ, రెండు సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. తాజాగా తన అనుచరగణంతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరడం బెల్లంపల్లి రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అనంతరం సబ్బని కృష్ణ మాట్లాడుతూ కవిత నాయకత్వం పట్ల నమ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూనే, రాష్ట్ర హక్కుల కోసం చేసే పోరాటంలో భాగస్వామ్యమవుతాను. త్వరలోనే బెల్లంపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లావ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు.



### విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

# మెరుగైన వసతులే లక్ష్యం

- గురుకుల పాఠశాల సందర్శనలో భాగంగా మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్
- వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం
- 91 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ రాజర్షి షా

**ఇచ్చోడ, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఇచ్చోడ మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో 'స్టూడెంట్ టాలెంట్ ఫెస్ట్'లో భాగంగా నిర్వహించిన వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గత ఏడాది ఇంటర్ ఫలితాల్లో ఈ కళాశాల 91 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉచిత విద్యతో పాటు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న 'స్టార్ 50' వంటి శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా బాలికా విద్య ఆవశ్యకతను గుర్తు చేస్తూ, 6 నుండి 14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించే 'రైట్ టు ఎడ్యుకేషన్' చట్టం గురించి వివరించారు. సెలవుల అనంతరం విద్యార్థులు గైర్హాజరు కాకుండా పాఠశాలలకు రావాలని, డ్రాపౌట్స్ లేకుండా చూడటంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. గత ఏడాది వరదల కారణంగా కూలిపోయిన ప్రహరీ గోడ సమస్యను పరిష్కరించేందుకు, పాఠశాల ఆధునీకరణకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ నిధులతో విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, డార్మిటరీల మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సరిపడా నీరు తాగుతూ హైడ్రేటెడ్‌గా ఉండాలని, ప్రతి గురువారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలోని కూలిన ప్రహరీగోడ, డ్రైనేజీ నిర్మాణాలను కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిపిఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తనాజీ, తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ రవీందర్, ప్రిన్సిపాల్ గీతాంజలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మొబైల్స్ పోతే ఫిర్యాదు చేయండి

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోయిన మొబైల్స్‌ను గుర్తించి వాటిని పోలీసు శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎస్పీ జానకి షర్మిల మంగళవారం అందజేశారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు వెంటనే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో రూ.2.56 కోట్ల విలువచేసే సెల్‌ఫోన్లు పట్టుకొని లబ్ధిదారులకు అందించినట్టు ఆమె తెలిపారు. సెకండ్ హ్యాండ్ ఫోన్ కొనేముందు ప్రజలు ఆ ఫోన్ వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని ఎస్పీ సూచించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**మందమర్రి, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ శాంతినగర్‌కు చెందిన బండారి రాజేష్ గౌడ్ అనే వ్యక్తితో వడదెబ్బతో సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ వంశీకృష్ణ మంగళవారం వేకువ జామున మృతిడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయ, సహకారాలు ఉంటాయని ఓదార్చారు. మృతుడు రాజేష్ గౌడ్ స్వయంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ మేనల్లుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# మైనర్ బాలికల వేధింపులకు పాల్పడితే జైలుకే




- సీఐ బన్సీలాల్ హెచ్చరిక
- మైనర్‌ను మోసం చేసిన యువకుడిపై పోక్సో కేసు
- నిందితుడి రిమాండ్
- అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**చెన్నూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

మైనర్ బాలికలను వేధింపులకు గురి చేసినా.. ప్రేమ పెళ్లిళ్ల పేరుతో వెంటబడి అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ బన్సీలాల్ హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా కిస్తంపేట గ్రామానికి చెందిన స్వామి అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను వేధిస్తున్నాడని నేపంతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ బన్సీలాల్ కేసు వివరాలను వెల్లడించారు. 15 సంవత్సరాల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటబడి నమ్మించి ఆమెపై అత్యాచారానికి పాల్పడటమే మైనర్ బాలికను వివాహం చేసుకొని ఆమెను మానసికంగా శారీరకంగా వేధించి ఇంటి నుంచి గెంటవేసిన స్వామి అనే యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఆయన తెలిపారు. నిందితుడు స్వామి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడి.. ఆ తరువాత అమ్మాయిని ఆమె కుటుంబికుల నిర్ణయానికి వ్యతిరేకంగా వివాహం చేసుకొని ఇంటికి తీసుకువెళ్లిన కొద్ది రోజులకే మానసికంగా శారీరకంగా వేధింపులకు గురి చేసి ఇంటి నుంచి గెంటి వేశాడు. గత 6 నెలలుగా మరల లైంగిక వేధింపులకు గురి చేయడంతో విసుగు చెందిన మైనర్ బాలిక తన తల్లితండ్రుల సహాయంతో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన, వివాహం చేసుకుని వేధింపులకు గురి చేసిన స్వామి అనే యువకుడిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు. మైనర్ బాలికలను ఎవరైనా ప్రేమ పెళ్లి పేరిట వెంట బడిన వారిని లైంగికంగా వేధింపులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా రౌడీ షీట్ తెరుస్తామని చెన్నూర్ పట్టణ సీఐ హెచ్చరించారు.



## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఇచ్చోడ కేజీబీవీలో టెలిస్కోపుల పంపిణీ విద్యార్థులకు శాస్త్రీయ దిశానిర్దేశం
- పుస్తకాలకే పరిమితం కాకుండా, అన్వేషణతో శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి.
- టెలిస్కోప్ ద్వారా అంతరిక్షాన్ని వీక్షించే అవకాశం

**ఇచ్చోడ, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం నిర్వహించిన టెలిస్కోప్‌ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టెలిస్కోపులను అందజేస్తోందని తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా, టెలిస్కోపుల ద్వారా అంతరిక్షంలోని గ్రహాలు, నక్షత్రాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఇటువంటి ఆధునిక పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సైన్స్ అనేది కేవలం పాఠం కాదని, అది ఒక అన్వేషణ ప్రక్రియ అని పేర్కొంటూ, ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తూ నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఆధునిక విద్యా పరికరాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టెలిస్కోప్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు టెలిస్కోప్ లు, సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, కేజీబివి ప్రత్యేక అధికారి మల్లిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జన్నారంలో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

- రైతు ప్రభుత్వమే మా లక్ష్యం
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ప్రభుత్వ మద్దతు ధరతోనే రైతులకు మేలు
- కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జన్నారం, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం):**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అన్నదాతలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం జన్నారంలో మార్క్‌ఫెడ్, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే ఐకేపీ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "తమది రైతు ప్రభుత్వం, రైతుల అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర లభించడం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీల స్పెషల్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తహసీల్దార్ బక్కయ్య, సెర్ప్ ఏపీఎం లలితకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు లక్ష్మీనారాయణ, ఫసిహుల్లా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసాక్, స్థానిక సర్పంచులు, నాయకులు కె. వెంకటి, నందునాయక, ఎం. రాజన్న, అల్లం రవి, డి. రమేష్, ఎం. ఇందయ్య, ఎం. సతీష్, రియాజోద్దీన్, డి. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ స్పెషాలిటీ ఉన్నా.. డాక్టర్లు లేరా?



- రిమ్స్ తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి
- ఆకస్మికంగా ఆస్పత్రిని తనిఖీ చేసిన పాయల్ శంకర్
- ఆస్పత్రిలో రోగుల ఇక్కట్లపై ఆరా తీసిన ఎమ్మెల్యే
- రూ. 150 కోట్ల భవనం ఉన్నా.. హైదరాబాద్, నాగ్‌పూర్‌కు రోగుల వలస
- ఎండల తీవ్రత దృష్ట్యా కూలర్ల ఏర్పాటు, లిఫ్ట్ మరమ్మత్తులకు ఆస్పత్రి సిబ్బందికి ఆదేశం..

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

పేదలకు వైద్య చికిత్సలు అందించేందుకు జిల్లాలో ఏకైక రిమ్స్ ఆస్పత్రి పని తీరుపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రిమ్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. పలు వార్డుల్లో రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య చికిత్సలపై ఆరా తీశారు. రిమ్స్ పారిశుద్ధ్య లోపంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. రిమ్స్‌లోని పలు కిటికి అద్దాలు పగిలి ఉండటం, అక్కడక్కడ గుట్కా, పాన్ మసాలను వాడుతూ ఉమ్మివేసిన దృశ్యాలు కనిపించడంతో వీటిని ఎప్పటికప్పుడు శుభ్రంపై దృష్టి సారించాలని డైరెక్టర్‌కు సూచించారు. ల్యాబ్‌ను పరిశీలించి రక్త నమూనాల సేకరణలో మిస్సింగ్ జరగడం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. రిమ్స్‌లోని వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతూ రోగులకు అందిస్తున్న వైద్యం, వారి విధుల పట్ల ఆరా తీశారు. వేసవి కాలం కారణంగా జిల్లాలో ముదురుతున్న ఎండలతో రోగులు ఇబ్బందులు పడకుండ అవసరమున్న చోట కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ఎప్పటికప్పుడు వేస్టేజీని వేరు చేసి శుభ్రం చేయాలని, లిఫ్ట్ మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆస్పత్రి నిర్వహణకు రావాల్సిన నిధులు విడుదల కాకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా దృష్టికి తీసుకెళ్తామన్నారు. రూ.150 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన సూపర్ స్పెషలిటి ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేకపోవడంతో చిన్నపాటి చికిత్సలకు సైతం రోగులు హైదరాబాద్, నాగ్‌పూర్, యావత్మాల్ పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వంతో చర్చించి వైద్యుల భర్తీ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు బోడిగం శ్రీకాంత్, నాయకులు కృష్ణ యాదవ్, పాయల్ శరత్, నిఖిల్, మనోజ్, వైద్యులు తదితరులున్నారు.



## జైనథ్‌లో రోడ్డెక్కిన అన్నదాతలు

**జైనథ్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

శనగ పంట కొనుగోలు చేయాలంటూ అన్నదాతలు రోడ్డెక్కారు. మంగళవారం జైనథ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. శనగలను రోడ్డుపై పోసి నిరసన తెలిపారు. రైతుల నిరసనకు అఖిలపక్ష నేతలు సంఘీబావం పలికి ఆందోళనలో పాల్గొన్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, మార్కెట్ అధికారులు రైతులను సముదాయించినా వినకపోవడంతో వారిని బలవంతంగా అరెస్టు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా అఖిల పక్షనేత లింగారెడ్డి మాట్లాడుతూ రైతుల ఇండ్లల్లో పంటను నిలువచేసేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతుంటే.. ఈనెల 30 వరకు కొనుగోళ్లు చేస్తామని అధికారులు ప్రకటించినప్పటికీ, కొనుగోళ్ల కోటా పరిమితి ముగిసిందని అధికారులు చేతెలెత్తేయడం సిగ్గు చేటన్నారు. ఐదు రోజుల్లో కొనుగోళ్లను పూర్తి స్థాయిలో చేపట్టకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో అఖిలపక్ష నేతలు మార్శెట్టి గోవర్ధన్, అశోక్ రెడ్డి, పిడుగు స్వామి యాదవ్, దేవన్న, వెంకట్ రెడ్డి, గణేష్ యాదవ్, నితీన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలు

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

రైతు వద్ద నుండి గిట్టుబాటు ధరకే ధాన్యా న్ని కొనుగోలు చేసి, రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలం నాగపూర్ దాల్మిల్, ఇంద్రవెల్లి మండలంలోని మార్కెట్ యార్డులో మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, జన్నారం, కడెం మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్క్ ఫేడ్ సంస్థ ద్వారా ప్రభుత్వమే రైతుల గిట్టుబాటు అయ్యే రేటుకే మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు



రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి



- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- కొండాపూర్, భాగ్యనగర్, పోచంపాడు గ్రామాల్లో రూ.58 లక్షల వ్యయంతో మౌలిక వసతుల కల్పన

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ భాగ్యనగర్ పోచంపాడు గ్రామంలో ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను బీజేఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ. 10 లక్షలతో ఎస్‌హెచ్‌జీవీవో భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో ఎస్‌హెచ్‌జీవీవో భవన వర్క్ షెడ్ నిర్మాణానికి, రూ.18 లక్షలతో ఎంపీపీఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, రూ. 20 లక్షలతో జడ్పీ హెచ్ఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజేందర్, రణధీర్, గ్రామ సర్పంచ్ ఎర్రగోల్ల ముత్తవ్వ పాల్గొన్నారు.



## ప్రజల భాగస్వామ్యంతో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**నిర్మల్ జిల్లాలో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జోరుగా కార్యక్రమాలు**
**రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో కార్యక్రమాలను పూర్తి చేస్తామని స్పష్టీకరణ**

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోందన్నారు. వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో చేపట్టిన పనుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పంచాయతీ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన 'అరైవ్ అలైవ్' వారోత్సవాలు కూడా విజయవంతంగా సాగాయని పేర్కొన్నారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అన్ని కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన అన్ని కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొనడం సంతోషకరమని, రానున్న రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, డీపీఓ శ్రీనివాస్, ఆర్టిఓ ర్గాప్రసాద్, వైద్య శాఖ అధికారి సౌ మ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ త్వరగా పూర్తి చేయాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 2 వారాలలో పూర్తి చేయాలని కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి లతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాల తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సెర్ప్ ఎపిఎంలు, విఓఎలు, సూపర్వైజర్లతో మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ప్రక్రియను వేగంగా చేయడంలో పంచాయతీ కార్యదర్శు లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విఓఎలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసే మ్యాపింగ్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతిరోజు మాపింగ్ ప్రక్రియపై పురోగతి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పనికి వచ్చే కూలీలు ఎండ తీవ్రత పట్లా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మంగలంలోని చింతగూడ గ్రామ శివారులో నిర్వహి స్తున్న ఉపాది హామీ పని ప్రదేశాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి, ఈజిఎస్, ఎపి ఓతో కలిసి కలెక్టర్ హరిత పరిశీలించారు. గత వారం నుండి రోజు రోజు ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయని వేడి గాలుల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. అనంతరం ఉపాధి కూలీలకు కలెక్టర్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే పరిశ్రమలలో ప్రమాదాలు జరుగకుండా పరిశ్రమల యజమనులు రక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ పరిశ్రమను ప్రజపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల రక్షణ పై ఏర్పాటు చేసిన మాక్ డ్రిల్ కార్యక్రమము లో నిజామాబాద్ డిప్యూటి చీఫ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ లక్ష్మి కుమారి ఎస్‌పిఎం వైస్ ప్రెసిడెంట్ ఎకే మిశ్రాతో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. అనంతరం కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయములో జనాభ గణన ప్రక్రియలో భాగంగా ఇళ్ల గణన కార్యక్రమములో విధులు నిర్వహించే ఎన్యూమరేటర్లు, సూపెర్ వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హరిత పాల్గొన్నారు.











# రిమ్స్‌లో గర్భిణీలకు అత్యాధునిక వైద్యం

- మెరుగైన సేవల దిశగా అడుగులు
- ప్రసూతి విభాగంలో అధునాతన వైద్య పరికరాలను ప్రారంభించిన కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే
- అభివృద్ధి కమిటీ నిధులతో తల్లి, బిడ్డల ఆరోగ్య పర్యవేక్షణకు పెద్దపీట
- అభివృద్ధికి రూ.6.33 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావడంతో వైద్యసేవలు మరింత మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం రిమ్స్ ఆసుపత్రిలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మునిసిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అత్యాధునిక యంత్రాలను, ఇతర వైద్య పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రసూతి విభాగంలో గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను, అభివృద్ధి కమిటీ నిధులతో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ, అత్యాధునిక యంత్రాలను, ఇతర వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్య స్థితిగతులను మరింత ఖచ్చితత్వంతో పర్యవేక్షించే అవకాశం కలుగుతుందని తెలిపారు. అంతకుముందు రిమ్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన రిమ్స్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, ఇంకా మెరుగుపరచవలసిన వసతులపై సుదీర్ఘంగా చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి కమిటీ సభ్యుల నుంచి 6 కోట్ల 33 లక్షల ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దీపక్ పుష్కర్, వివిధ విభాగాల అధిపతులు, రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన ఆశ్రమ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్



**ఉట్నూర్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని అర్థమయ్యే రీతిలో పాఠాలు బోదించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ ఉపాధ్యాయులను ఆదేశించారు.మంగళవారం మండలశీలోని యందా,నర్సాపూర్, ఇంద్రవెల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇష్ట గోష్టితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా సమయానికి భోజనాన్ని అందిస్తున్నారా మెనూ ప్రకారంగా అందిస్తున్నారా భోజనాలు రుచికరంగా ఉన్నాయా అని తెలుసుకొని క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించి వారికి పాటలను బోధించారు విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచిని ఆస్వాదించారు, అలాగే కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి, ఎఎన్ఎం లతో ఐటీడీఏ పల్స్ యాప్ పనితీరుపై ఆరా తీశారు, పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు, ఆర్ ఓ ప్లాంట్ పనితీరును పరిశీలించారు,ఇంద్రవెల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని లు ప్రజా పాలనా భాగంగా నిర్వహించిన వ్యాసరచనలు , చిత్రలేఖనలను తిలకించి వారి ప్రతిభను అభినందించారు, ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు వార్డెన్, ప్రిన్సిపల్కు, కామటీ, వంట పని వారు, శానిటరీ మరియు మల్టీపర్పస్ వర్కర్లు కు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY


### ఉర్దూ మీడియం పాఠశాల మూసివేసి

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా

**మండల విద్యాధికారిపై చర్యలేవీ..? చర్యల జాప్యం పై టీఎస్పీటిఏ ఫైర్**

**విద్యాశాఖ అధికారికి నిరవధిక నిరాహార దీక్ష నోటీసు అందజేత**

**నిర్మల్, ఏప్రిల్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో 20 మంది విద్యార్థులతో కొనసాగుతున్న పంజెషా ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అకారణంగా మూసివేసి విద్యార్థుల భవిష్యత్తు తో చెలగాటమాడిన మాజీ నిర్మల్ అర్బన్ ఎంఈఓ పై శాఖపరమైన చర్యలు చేపట్టాలని మేవా, టిఎస్పిటిఏ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. వారం రోజుల్లోగా మూసేసిన పాఠశాలను అధికారికంగా తెరిపించాలని అదేవిధంగా కారకుడైన మండల మాజీ విద్యాధికారిపై సస్పెన్షన్ వేటువేయాలనే డిమాండ్ చేశారు.లేనట్లయితే స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని ఆ సంఘం నాయకులు స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి నిరవధిక నిరాహార దీక్ష నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షబ్బీర్ అలీ, డాక్టర్ సాజిద్ లు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారం లోకి నెట్టి రాత్రికి రాత్రే ఆ పాఠశాలను మూసివేసి విద్యార్థులను డ్రాప్ అవుట్ బాక్స్ లో వేయడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు.ఇలాంటి అధికారులు విద్యావ్యవస్థకు చీడపురుగులాంటివారని అన్నారు.ఇలాంటివారిని ఏరి పారేయాలి అన్నారు.విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న ఆ పాఠశాలను పునఃప్రారంభం చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారికి ,ఆర్జెడి వరంగల్ కు పలుమార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికి పట్టించుకోకపోవడంలోని ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. వారం రోజుల్లోగా ఆ పాఠశాలను పునః ప్రారంభించి, పాఠశాల మూసివేసిన మాజీ మండల విద్యాధికారిపై సస్పెన్షన్ వేటు వేయాలని, లేనట్లయితే నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.రెండు నెలల కావస్తున్న తాత్సారం చేస్తూ సమస్యను పరిష్కరించకుండా సాగదీయడం జిల్లా విద్యాశాఖకే చెల్లిందన్నారు. నిరవధిక నిరాహార దీక్ష నోటీస్ అందజేసిన వారిలో నాయకులు ప్రవీణ్ కుమార్,మక్సుద్ అహ్మద్, ఆసిఫ్, ఫాజిల్, అలీముద్దీన్, మాజిద్ మోహిఉద్దీన్, మజహార్ హుస్సేన్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

